పుణ్యకార్యాలతో మనసుకు ప్రశాంతత



షెడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతపూర్: మనం చేసే పుణ్యకార్యాలతోనే మనస్సుకు ప్రశాంతత చేకూరుతుందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శారదానగర్‌లో 30 ఏళ్లుగా రేకుల షెడ్డులో చెప్పుల మరమ్మతులు చేసుకుంటూ శివాజీరావు జీవనం సాగిస్తున్నాడు. షెడ్డు శిథిలావస్థకు చేరడంతో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వరరావు ఆర్థిక సాయం చేసి నూతన షెడ్డును ఏర్పాటు చేశారు. ఈ షెడ్డును ఎమ్మెల్యే ఆదివారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పుణ్యకార్యాలు చేసే వారికి మానసిక ప్రశాంతతతో పాటు అన్నీ శుభాలే జరుగుతాయన్నారు. సొంత నిధులతో షెడ్డును ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నేత గంధం నాగేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషి చేయాలి



మచ్చబొల్లారంలో అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పిస్తున్న కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్

అల్వాల్: మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మచ్చబొల్లారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ అన్నారు. కౌకూర్‌లో బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు ఆదివారం జ్ఞానమాల వేసే కార్యక్రమానికి ఆయన హాజరై నివాళులర్పించారు. కార్యక్రమంలో దొంతు లక్ష్మీ, మంగా, నాగమణి, ఉషా, పోతరాజు శ్రీనివాస్, శ్యామ్‌రావు, బాలనర్సింహ, రవీంద్రనాథ్, రమేష్, కృష్ణశర్మ, దత్తస్వరూప్, రాజేందర్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు



అల్వాల్: కానాజిగూడలోని మరకత శ్రీలక్ష్మీ గణపతి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. స్వామి వారికి సుప్రభాత సేవ, విశేష హోమాలు, మహా పూర్ణాహుతి, కుంభాభిషేకం, శిఖరాభిషేకం, పుష్పయాగం, మహా లింగార్చన తదితర కార్యక్రమాలు చేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు, కార్యనిర్వాహకులు మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి, వెంకటరావు, శ్రియ, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన



ఉప్పల్: ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. నాట్యకళా సమితి వారు నాదం కార్యక్రమంలో భాగంగా శ్రీ స్వాతి తిరుణాల్ రచనలకి నృత్య రూపకల్పన చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. సుధామాల, చంద్రశేఖర్, అడపా భరణి, వనిర్మాణ, రేణుక ప్రభాకర్, నళిని రమణ తదితర కళాకారులు ప్రదర్శించి మెప్పించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మల్లాపూర్: మల్లాపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థులు 2006–2007 సంవత్సరానికి చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం వారు చదువుకున్న రోజుల్లో ఆడిపాడిన స్మృతులను గుర్తుచేసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ రంగారెడ్డి, నర్సింహ, విమల, దేవి, సునంద, సాయికుమారిని సత్కరించారు.

సోనీయాగాంధీనగర్ ఫేజ్–1 అధ్యక్షుడిగా భిక్షపతి



భిక్షపతిని అభినందిస్తున్న కాలనీవాసులు

కుషాయిగూడ: హోరాహోరీగా జరిగిన సోనీయాగాంధీనగర్ ఫేజ్–1 ఎన్నికల్లో శామల భిక్షపతి ప్యానెల్ ఘన విజయం సాధించింది. దీంతో ఎన్నికల అధికారి భిక్షపతిని కాలనీ అధ్యక్షుడిగా ప్రకటించారు. మూడు ప్యానెల్లు పోటీ పడగా భిక్షపతి ప్యానెల్ అత్యధిక ఓట్లతో విజయం సాధించింది. ఉపాధ్యక్షుడిగా పారుపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పలుగుల గోపాల్, కోశాధికారిగా చింతల వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శిగా కలమంట శ్రీనివాస్ గెలుపొందారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని కాలనీవాసులు అభినందించారు.

ఘనంగా దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠ

మేడ్చల్: పట్టణంలోని కింది బస్తీలో నూతనంగా నిర్మించిన దుర్గమ్మ ఆలయంలో అమ్మవారి పున ప్రతిష్ఠ మహోత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి భక్తులకు అన్నదానం నిర్వహించారు.

బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి



బోడుప్పల్‌లో ఇంటింటి ప్రచారంలో చామకూర మల్లారెడ్డి



చిలుకానగర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

బోడుప్పల్: బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి విజయానికి కృషి చేయాలని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బోడుప్పల్‌లో ఆదివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా 11వ డివిజన్ కార్పొరేటర్ కొత్త శ్రీవిద్యగౌడ్ ఆధ్వర్యంలో హేమానగర్‌లో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరాల్లో బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. బీఆర్‌ఎస్ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయన్నారు. కార్యక్రమంలో బోడుప్పల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణిగౌడ్, ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో కార్పొరేటర్ ప్రచారం

ఉప్పల్: కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ఆదివారం చిలుకానగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. న్యూరాంనగర్, అన్నపూర్ణ కాలనీ, ధర్మపురి కాలనీ తదితర ప్రాంతాల్లో నాయకులు కార్యకర్తలతో కలిసి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే: రాగిడి లక్ష్మారెడ్డి

రామంతపూర్: మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రామంతపూర్ డివిజన్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మొహమ్మద్ ముస్తాక్ ఆధ్వర్యంలో పలు వీధుల్లో నిర్వహించిన రోడ్ షో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డితో పాటు ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుపెట్టుకుని పార్టీకి అండగా ఉంటారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి జహంగీర్, మాజీ కార్పొరేటర్ గంధం నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

'అభివృద్ధియే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తుంది'

మల్లాపూర్: బీఆర్‌ఎస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ నాచారం కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్ ఆదివారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధియే బీఆర్‌ఎస్‌ను గెలిపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో..

బీఆర్‌ఎస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం పలు కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



రామంతపూర్ రోడ్ షోలో బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి



నాచారంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతి తదితరులు

మూడోసారి మోదీ ప్రధాని ఖాయం



సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్



సాయినగర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

మల్లాపూర్: నాచారంలోని బీజేపీ కార్యాలయంలో మల్లాపూర్‌కు చెందిన పలువురు నాయకులు బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ హాజరై వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మూడవసారి మోదీ ప్రధాని కావడం ఖాయమన్నారు. పదేళ్లుగా దేశంలో సుపరిపాలన అందిస్తున్న మోదీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అన్ని వర్గాల వారు బీజేపీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, నాయకులు శైలేష్‌రెడ్డి, అనుమలు మహేష్, చంద్రమౌళి, రవీందర్‌రెడ్డి, ధర్మారెడ్డి, సత్యనారాయణ, ఫణీందర్, శ్రావణ్, భాస్కర్‌రెడ్డి, పద్మారెడ్డి పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల ప్రచారం

గౌతంనగర్: బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ను గెలిపించాలని కోరుతూ ఆదివారం బీజేపీ నాయకులు సాయినగర్‌లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు వీకే.మహేష్, వాసంశెట్టి శ్రీనివాస్, రాంబాబు, డివిజన్ అధ్యక్షుడు లక్ష్మణ్, గణేష్ ముదిరాజ్, స్వర్ణలత, మంజుల, మహేష్, ప్రకాష్, రాజేష్, బలరాం, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

'బీజేపీతోనే దేశాభివృద్ధి'

హబ్సిగూడ: బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్‌ని గెలిపించాలని కోరుతూ ఆదివారం మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ కక్కిరేని చేతనహరీష్‌తో కలిసి హబ్సిగూడ డివిజన్ పరిధిలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి ఈటల రాజేందర్‌ని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కక్కిరేని హరీష్, నాయకులు సంజయ్ పటేల్, సుమన్‌రావు, సాయికిరణ్, ఎల్లాచారి, వెంకటరెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్‌గుప్తా, కృష్ణ, సోమయ్యగౌడ్, రమేష్‌నాయక్, హేమంత్ మూలే, వెంకన్న, లక్ష్మణ్, లతారెడ్డి, శివగౌడ్ పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

మల్లాపూర్: బీజేపీ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లెల నర్సింహరావు ఆధ్వర్యంలో ఆదివారం పలువురు బీఆర్‌ఎస్ నాయకులు మల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్‌రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణలో అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంజి మాదిగ, రమేష్‌గౌడ్, వారి అనుచరులు చేరారు.



హబ్సిగూడలో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సుభాష్‌రెడ్డి, కార్పొరేటర్ చేతన



బీజేపీలో చేరుతున్న పలువురు బీఆర్‌ఎస్ నాయకులు

అందరం కలిసి బీఆర్‌ఎస్‌ను బలోపేతం చేద్దాం

పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి



పీర్జాదిగూడ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ సమన్వయ కమిటీలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి సభ్యులు

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్‌ఎస్ కార్యాలయంలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు బండారి రవీందర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన నూతన సమన్వయ కమిటీల ఏర్పాటులో భాగంగా నిర్వహించిన సమావేశంలో 1వ డివిజన్ బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. డివిజన్ నాయకులు, పార్టీ శ్రేణుల అభిప్రాయం మేరకు నూతన అధ్యక్షుడు కె.ఆంజనేయులు, జనరల్ సెక్రటరీగా రమేష్, జి.గోపాల్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు అక్షిత్ యాదవ్, ఎస్సీసెల్ అధ్యక్షుడు రామకృష్ణ, ఎస్టీసెల్ అధ్యక్షుడు రాంనాయక్, అడ్వైజర్లు చిరంజీవులు, రమణారెడ్డిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాగిడి లక్ష్మారెడ్డి, మేయర్ జక్క వెంకట్‌రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. త్వరలో డివిజన్ పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు బీఆర్‌ఎస్‌ను బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని సూచించారు. కార్యక్రమంలో ఏనుగు మనోరంజన్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మహిళా అధ్యక్షులు నిర్మల, నేతలు కన్నాభాయ్, శ్యామల సాయిలు, నర్సింహ, ప్రశాంత్, కైసర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

కీసర: గోధుమకుంట గ్రామంలో నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో ఆదివారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలంతా భక్తిభావం కలిగి ఉండాలన్నారు. మాజీ సర్పంచ్ ఆకిటి మహేందర్‌రెడ్డి, ఎర్రోల్ల పర్వత్‌రెడ్డి, చీర కృష్ణయాదవ్, మాజీ ఉపసర్పంచ్ అంజనేయులు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు మంచాల పెంటయ్య, ఎంపీటీసీ సభ్యుడు మంచాల కిరణ్‌జ్యోతిప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

పోచారం: అక్రమంగా రవాణా చేస్తున్న మద్యం సీసాలను పోచారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఐ రాజు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విశ్వసనీయ సమాచారం మేరకు చౌదరిగూడలోని ఓయూ కాలనీ వద్ద పోలీసులు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓ వ్యక్తి వద్ద మద్యం సీసాల కార్టన్ దొరికింది. నిందితున్ని తొర్రూర్‌కు చెందిన కె.వైభవ్‌గా గుర్తించారు. ఇతను వెంకటాపూర్‌లోని అనురాగ్ యూనివర్సిటీ హాస్టల్‌లో ఉంటున్నట్లు తెలిసింది. బడ్‌వీజర్ బీర్ కార్టన్ (30 సీసాలు)తో పాటు బ్లాక్ అండ్ వైట్ బ్లెండెడ్ స్కాచ్ విస్కీ బాటిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకుని, నిందితునిపై కేసు నమోదు చేశారు.

వడదెబ్బతో చికిత్స పొందుతున్న యాచకుడు



ఘట్‌కేసర్: ఘట్‌కేసర్‌లో ఓ యాచకుడు వడదెబ్బకి గురయ్యాడు. ఎస్సై రాము తెలిపిన వివరాలు ప్రకారం.. ఓ యాచకుడు ఘట్‌కేసర్‌లో భిక్షాటన చేసుకుంటున్నాడు. శనివారం వడదెబ్బతో రోడ్డు పక్కన పడి ఉండటంతో స్థానికులు ఘట్‌కేసర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం పోలీసులు అతడిని గాంధీ ఆస్పత్రికి తరలించారు. పేరు గంధం హనుమంతు, సికింద్రాబాద్ అంటూ తెలిపాడు. ఆచూకీ తెలిసిన వారు ఘట్‌కేసర్ పీఎస్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కృషి



మాట్లాడుతున్న సునీతమహేందర్‌రెడ్డి

అల్వాల్: ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి పార్లమెంటరీ నియోజకవర్గ సీపీఐ ముఖ్య కార్యకర్తల సమావేశం అల్వాల్ సర్కిల్ లోతుకుంటలోని శుభశ్రీ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీతమహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే సాంబశివరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కొద్ది రోజులకే ఆరు గ్యారెంటీలో ఐదు గ్యారెంటీలు అమలు చేశామని, ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని సీపీఐ కార్యకర్తలకు హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే సాంబశివరావు మాట్లాడుతూ.. నరేంద్రమోదీపై, కేసీఆర్‌పై ప్రజల్లో నమ్మకం పోయిందని, అందుకే కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చి అధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో చాడ వెంకట్‌రెడ్డి, బోస్, సహదేవ్, సాయిలుగౌడ్, జంగయ్య, బాల మల్లేష్, రొయ్యల కృష్ణమూర్తి, దామోదర్‌రెడ్డి, నర్సింహ, దశరథ్, ఛాయాదేవి పాల్గొన్నారు.



ఏఎస్‌రావునగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ పావనీరెడ్డి

ఉప్పల్‌లో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

ఉప్పల్: మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీతా మహేందర్‌రెడ్డికి మద్దతుగా ఉప్పల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఉప్పల్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్నం మహేందర్‌రెడ్డి కాలనీవాసులను ఆప్యాయంగా పలకరించి ఓటును అభ్యర్థించారు. పద్మావతి కాలనీ, సెవన్ హిల్స్ కాలనీ, వేంకటేశ్వరకాలనీ, మల్లికార్జుననగర్, స్వరూప్‌నగర్, శేషసాయినగర్, ఆనంద్‌నగర్ తదితర కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్లతో కలిసి ప్రచారం నిర్వహించారు.

సునీతా మహేందర్‌రెడ్డి విజయం తథ్యం

కాప్రా: మల్కాజ్‌గిరి పార్లమెంట్ అభ్యర్థిగా సునీతా మహేందర్‌రెడ్డి విజయం తథ్యమని మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావనీరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం ఏఎస్‌రావునగర్ డివిజన్ ఆమె పట్నం సునీతకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసనగర్ కాలనీ అసోసియేషన్, సీనియర్ సిటిజన్ ప్రతినిధులను కలిసి కాంగ్రెస్‌కు ఓటు వేయాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాతినిధ్య వహించిన ఈ మల్కాజ్‌గిరి పార్లమెంట్‌లో తిరిగి కాంగ్రెస్ అభ్యర్థినే గెలిపించి ఆయనకు గిఫ్ట్‌గా ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, పట్నం సునీతను గెలిపించి లోక్‌సభకు పంపిస్తే ఈ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్, రాఘవరెడ్డి, అంజిరెడ్డి, నాగరాజు, పాకల రాజు, శివానంద్, యంఎస్ చారి, ఆనంద్, పూర్ణచందర్‌రావు, సుదర్శన్‌రెడ్డి, దశరథ్, బోస్, మోహన్‌రావు శర్మ, హన్మంత్ రెడ్డి, సాంబయ్య, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



ఉప్పల్‌లో ప్రచారం చేస్తున్న పట్నం మహేందర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి



వజ్రేష్‌యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు

మేడిపల్లి: దేశ సమగ్రతకు,అభివృద్ధికి పాటు పడే కాంగ్రెస్ పార్టీని ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ కార్పొరేటర్ పాశం శశిరేఖా బుచ్చియాదవ్, పార్టీ 25వ డివిజన్ నాయకులు రాజ్‌కుమార్, సునీల్ ఆధ్వర్యంలో ఆదివారం పలువురు వజ్రేష్ యాదవ్, కుర్ర శివకుమార్, తుంగతుర్తి రవి, బుచ్చియాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. మోదీ నేతృత్వంలో కొనసాగుతున్న బీజేపీ పాలనలో కార్పొరేట్ సంస్థలు బలోపేతమయ్యాయి తప్పితే పేద వర్గాలు మరింతగా దిగజారి పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. మోదీ అనుసరిస్తున్న విధానాలతో దేశంలోని పేదలు, రైతులు మరింతగా దిగజారి పోతున్నారని విమర్శించారు.

మల్కాజిగిరి లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి పట్నం సునితామహేందర్‌రెడ్డిని గెలిపించుకుని సీఎం రేవంత్ రెడ్డికి కానుకగా ఇవ్వాలని కోరారు. నగర డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ మాట్లాడుతూ.. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అన్యాక్రాంతమైన పార్కులలో వెలుస్తున్న అక్రమ నిర్మాణాలను నిలవర్చి కట్టడాలను తొలగించేలా అధికారులకు ఆదేశాలిస్తామని, ఆక్రమణదారులు ఎంతటివారైనా వదిలే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు శ్రీలత, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, పాశం రాజు యాదవ్, మణిరాం నాయక్, లక్ష్మణ్, జయరాం తదితరులు పాల్గొన్నారు.